పేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

● ఎమ్మెల్యే నోముల భగత్

నాగార్జునసాగర్ : కేసీఆర్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం తన తండ్రి నోముల నర్సింహయ్య విగ్రహావిష్కరణకు వచ్చిన ఆయన నందికొండలోని తన క్యాంపు కార్యాలయంలో పెద్దవూర మండలం పర్వేదుల గ్రామానికి చెందిన 44మంది రైతులకు 57ఎకరాల భూమి పట్టాలను స్థానిక సర్పంచ్ దండా మనోహర్‌రెడ్డి జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాతల నుంచి వారసత్వంగా వచ్చిన భూమిని యాభై ఏళ్లుగా సేద్యం చేసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వాలు, నాయకులు వీరిని ఎవరూ పట్టించుకోలేదన్నారు. 167 సర్వే నంబర్‌లో 480 ఎకరాలుండగా కార్యాలయాల చుట్టూ తిరగలేక పట్టాలు పొందలేక పోయారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు లింగారెడ్డి, ఎస్‌కె. బషీర్, రవినాయక్, ఎంపీటీసీ శ్రీరాములు పాల్గొన్నారు.


పర్వేదుల పేదలకు వ్యవసాయ భూ పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీటీసీ


హాలియాలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

హాలియా : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామీణ క్రీడలు, క్రీడాకారులకు అధిక ప్రాధాన్యం లభిస్తోందని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య 67వ జయంతి వేడుకల సందర్భంగా నోముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణంలో నిర్వహించిన నాగార్జున సాగర్ నియోజకవర్గ స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే నోముల భగత్ కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడా కారులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంపత్‌కుమార్, జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాలు, వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షుడు సైదాచారి, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, డైరెక్టర్ రాంబాబు, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జానయ్య. కోఆప్షన్ సభ్యులు సైదులు నాయకులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

పెద్దవూర : శిశు విక్రయాలు, బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, ఆడపిల్లల అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గౌస్య అన్నారు. సోమవారం మండలంలోని చలకుర్తి జెడ్పీహెచ్ఎస్ లో విద్యార్థినులతో 'బేటీల బచావో.. బేటీ పడావో' కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం బాలికల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే 1098, మహిళలపై గృహ హింస, బలాత్కారం జరిగితే 181, ఏదైనా ప్రమాదంలో ఉంటే 100 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.అన్నారు. ఆడపిల్లలకు 18, మగపిల్లలకు 21ఏళ్లు నిండితేనే వివాహాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జార్జ్, ఉపాధ్యాయులు కత్తి ఉమామహేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్లు శాంత, యాదమ్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

తెలంగాణలోనూ కులగణన చేపట్టాలి


బిహార్ సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీసీ నేతలు

మిర్యాలగూడ టౌన్ : బిహార్ మాదిరిగానే తెలంగాణలోనూ కులగణను చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేశ్ అన్నారు. కుల గణనను చేయాలని ప్రకటించిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ఫ్లెక్సీకి సోమవారం పట్టణంలోని రామచంద్రాగూడెంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిహార్‌లో 38జిల్లాలు ఉన్నప్పటికీ రూ.500కోట్ల వ్యయంతో రాష్ట్రంలో ఉన్న జనాభా మొత్తాన్ని కుల గణన చేయాలని చెప్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు లక్ష్మణ్‌రాజు, శంకర్, శివ, మల్లేష్, విష్ణువర్ధన్ గౌడ్, రాజేందర్, రమేష్, సైదులు, సురేష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవీ, వనిత క్లబ్‌లు ముందుండి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని విఘ్నేశ్వర ఎస్టేట్‌లో క్లబ్‌ల రీజినల్ చైర్మన్ రాయపూడి భవాని ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వనిత, వాసవీక్లబ్ కార్యవర్గాల ప్రమాణస్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వాసవీ క్లబ్ వనిత అధ్యక్షురాలుగా కె. రమాదేవి, కార్యదర్శిగా గుండా లక్ష్మి, కోశాధికారిగా పయిడిమర్రి ఉషాబాల, వాసవీ క్లబ్ వనిత కుసుమాంబ అధ్యక్షురాలుగా గుంటూరు అనిత, కార్యదర్శిగా తల్లం పుష్పవతి, కోశాధికారిగా గౌరు లలితలు ప్రమాణస్వీకరించారు. అనంతరం ఓల్డేజ్ హోంకు బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా విశాలకు కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, యామా దయాకర్, కోటగిరి రామకృష్ణ, ఆర్ఎస్ తిరునగరు పద్మావతి, ఆర్ఈసీ వీరవెల్లి పద్మావతి, జెడ్సీ భోనగిరి లావణ్య, మాశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న వాసవీ, వనిత క్లబ్ కార్యవర్గ సభ్యులు

చెక్కు అందజేత

త్రిపురారం : మండలంలోని రాజేంద్రనగర్ గ్రామ పంచాయతీకి చెందిన సైదాబాబుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాసరెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ బిట్టు రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, అనుముల వెంకట్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న అనుముల శ్రీనివాస రెడ్డి

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనకు సిద్ధం

మిర్యాలగూడ అర్బన్ : మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే వారితో కలిసి ఆందోళనకు సిద్ధమవుతామని ఏఐఎఫ్‌బీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు వెళ్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో వారి పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. కనీస వేతనం రూ.25వేలకు పెంచి సకాలంలో వేతనాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నబోయిన నర్సమ్మ, జలీల్, నజీర్, సందీప్‌రెడ్డి, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.


దీక్షకు మద్దతు తెలుపుతున్న ఏఐఎఫ్‌బీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము

విద్యార్థి సంఘం నాయకుల అరెస్టు అప్రజాస్వామికం


దేవరకొండ : అరెస్టయిన నాయకులు

తిరుమలగిరి (నాగార్జునసాగర్) : ఎస్ఐ, కాని స్టేబల్ అర్హత ఫలితాల్లో జరిగిన అవకతవకలపై, అన్యాయంపై పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగదీశ్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అరెస్టు చేసిన విద్యార్థులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, వరప్రసాద్, రాకేష్, సాయి, సందీప్, గోపి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 'ఛలో ప్రగతి భవన్' కార్యక్రమ నేపథ్యంలో సోమవారం మండల పరిధిలోని పడ్మట్‌పల్లి, తూర్పుపల్లి గ్రామాల్లో పలువురు విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి దేవరకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నూనె సురేష్‌లు మాట్లాడారు. అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరన్నారు. అరెస్టయిన వారిలో పలువురు విద్యార్థి సంఘం నాయకులు ఉన్నారు.

కేబుల్ ఆపరేటర్ల పొట్టకొడుతున్న ట్రాయ్

హాలియా : కేబుల్ ఆపరేటర్ల పొట్టకొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం సంస్థ అయిన ట్రాయ్ (టెలికాం రెగ్యులేటరీ ఆథారిటీ ఆఫ్ ఇండియా) నిర్ణయాలు తీసుకుంటుందని కేబుల్ ఆపరేటర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన కేబుల్ ఆపరేటర్ల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. , టీవీ పే చానళ్ల రేట్లు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కేబుల్ రంగంలో లక్షకు పైగా ఆపరేటర్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, పరోక్షంగా మరో లక్ష కుటుంబాలు ఆధారపడి ఉన్నారన్నారు. సెటప్ బాక్స్‌లు రావడంతో కేబుల్ ఆపరేటర్ల జీవనోపాధి దెబ్బతిని అనేక మంది ఆత్మహత్యలకు గురయారన్నారు. తక్షణమే వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ట్రాయ్ నిర్ణయాలు ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల జిల్లా నాయకులు టి కొండల్, ఆపరేటర్లు హైమద్ అలీ, ఆంజనేయులు, శ్రావణ్, శంకర్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కత్తి శ్రీనివాస్‌రెడ్డి

సీఎంఆర్‌ను ఎగుమతి చేయాలి

దేవరకొండ : మిల్లర్లు సీఎంఆర్‌ను సాధ్యమైనంత త్వరగా ఎగుమతి చేయాలని పౌరసరఫరాల శాఖ డీటీ మాచన రఘునందన్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డులోని రైస్ మిల్లును ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. మిల్లులు పౌరసరఫరాల సంస్థకు, భారత ఆహార సంస్థకు పంపాల్సిన లెవీ బియ్యాన్ని త్వరితగతిన పంపాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. మిల్లులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఏయే మిల్లులు ఎంతెంత ధాన్యం దిగుమతి చేసుకున్నాయన్న వివరాలను ఆయన తెలుసుకున్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

మిర్యాలగూడ టౌన్ : ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని బాపూజీనగర్‌లో అభివృద్ధి పనులకు మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు శంకుస్థాపన చేశారు. బాలాజీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.50లక్షలు వరకు నిధుల వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సందేశీ ఆంజనేయరాజు, బిఆర్ఎస్ పట్టణ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వర్‌రావు

ఘనంగా ఫాతిమా షేక్ జయంతి


ఫాతిమా షేక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకొండ : భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 192వ జయంతిని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో డా బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్ర ఆంజనేయులు మాట్లాడుతూ మహిళలకు విద్య చాలా అవసరమని భావించి ఉద్యమించిన మహాత్మా జ్యోతిబా పూలే,సావిత్రిబాయి పూలే దంపతులతో కలిసి సామాజిక సేవకు నడుం బిగించిన మహనీయురాలు అని ఆమె సేవలను కొనియాడారు. అంతకు ముందు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రయిస్, చెన్నయ్య, పొట్ట మురళి, ఎర్ర విజయ్, జాని, వెంకటేష్, నర్సింహ, అంజయ్య, శంకర్ ఉన్నారు.

హాలియా : భారతదేశ తొలి మహిళ ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 191వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఫాతిమా షేక్ చిత్రపటానికి నాయకులు సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుడు వహీదుల్లా ఖాన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, అట్టడుగున ఉన్న ముస్లిం వర్గాలకు విద్యా వికాసం కోసం ఫాతిమా షేక్ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మందా సైదులురావు గౌతమ్, పేర్ల రాములు, యడవెల్లి రాంబాబు, షేక్ షర్ఫోద్దీన్, షేక్ అహ్మద్, వహీద్, మాజీ ఎంపీపీ ఏడుకొండలు, ఆకారపు నరేష్, కరీం, తావుర్యా నాయక్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవూర : మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు కర్నాటి వెంకట్‌రెడ్డి మాతృమూర్తి రమణమ్మ పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం ఆమె దశదినకర్మకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై రాణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్య, చెన్ను సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రాణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతి


వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని కోరుతూ కౌన్సిలర్ జావీద్ మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, చైర్మన్ తిరునగరు భార్గవ్‌లకు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలో కో ఆప్షన్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో ఏడాదికాలం నుంచి ఖాళీగానే ఉంటుందన్నారు. నోటిఫికేషన్ పడే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా తమ వార్డుల్లో డ్రెయినేజీ వ్యవస్థతో పాటు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ఆ పత్రం కౌన్సిలర్ జావీద్ కృషి చేయాలని కోరారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాల ఆవిష్కరణ

నాగార్జునసాగర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా సపావత్‌తండా ప్రీమియర్ లీగ్ సీజన్ -2 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాలను నందికొండ హిల్ కాలనీలోని వైఎస్సార్‌టీపీ కార్యాలయంలో నాగార్జునసాగర్ ఇన్‌చార్జ్ రమావత్ స్వామినాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్‌ను జనవరి 12నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి వైఎస్సార్‌టీ పీ ఇన్‌చార్జ్ స్వామినాయక్ రూ.25000, ద్వితీయ బహుమతిగా తండా సర్పంచ్ మునినాయక్, నాగునాయక్‌లు రూ.15000లు, మూడో బహుమతిగా గణేశ్‌యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.10,000లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టీపీ యూత్ అధ్యక్షుడు రమావత్ హనుమా, యువజన సంఘం సభ్యుడు ప్రవీణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.


టోర్నమెంట్ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలి

మిర్యాలగూడ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలని మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ అన్నారు. సోమవారం పట్టణంలో 'యూత్ జోడో- బూత్ జోడో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్, పర్వేజ్‌ఖాన్, సతీష్‌నాయుడు, సికిందర్, చంటి, అశోక్, ఇమ్రాన్, శేఖర్, కిరణ్, నవీన్ రెడ్డి, మస్తాన్, నాగరాజు, రాహుల్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థి ఎంపిక

త్రిపురారం : జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని చెన్నాయిపాలెం జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థి గణేశ్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లావూరి వెంకన్న నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేశ్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చాలని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, పైదయ్య, సైదులు, అంజమ్మ, మక్లా నాయక్, స్వామి, మాలోతు దశరథ నాయక్, శ్రీనివాస్, శ్రీదేవి, దుర్గా, మల్లేశ్వరి తదితనేలే పాల్గొన్నారు.

దేవరకొండను జిల్లాగా ప్రకటించాలి

దేవరకొండ : దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని బహుజన రాజ్యం పార్టీ(పూలే-అంబేద్కర్) దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేతావత్ బాబూరాం నాయక్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా కేంద్రానికి దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని డిండి నుంచి వెళ్లాలంటే దాదాపు వంద కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,అధికారులు దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని ఆయన కోరారు.

భూసారంపై రైతులకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఏఈఓ రావుల నరేశ్

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారుకంట తండాలో సోమవారం రైతులకు భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై ఏఈఓ రావుల నరేశ్ అవగామన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నేలల్లో భాస్వరం నిల్వలు చాలా వరకు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుర్ర సుజాత, మాజీ సర్పంచ్ కుర్ర శ్రీనులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

నోముల నర్సింహయ్యకు నివాళి

నాగార్జునసాగర్ : హిల్‌కాలనీ నెహ్రూపార్కులో ఏర్పాటు చేసిన నోముల నర్సింహయ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే భగత్ సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రి కా ర్ చైర్మెన్ రామచంద్రనాయక్, పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, నందికొండ హాలియా మున్సి పాలిటీల చైర్‌పర్సన్లు కర్ణఅనూషాశరత్‌రెడ్డి, పార్వతమ్మశంకరయ్యలు, పెద్దవూర పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, పార్టీ నాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డి, వాసుదేవుల సత్యనారాణరెడ్డి, సంపత్‌కుమార్, వైస్‌చైర్మెన్ బిన్ని, హాలియా, నిడమనూరు మార్కెట్‌కమిటీ చైర్మెన్లు జువ్వాజివెంకటేశ్వర్లు, మర్లచంద్రారెడ్డి, పెద్దవూర మండల రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, బీఆర్ ఎస్‌కేవీ రాష్ట్ర కార్యదర్శి బషీర్, మండల పార్టీ అధ్యక్షుడు రవినాయక్, టౌన్ అధ్యక్షుడు సత్యనార్యాణ,కార్యదర్శి కృష్ణ,కౌన్సిలర్లు రామకృష్ణ, ఇందిర, రమేశ్‌జీ, మంగ్తానాయక్ పాల్గొన్నారు.

హాలియా : దివంగత మహానేత నోముల నర్సింహ్మయ్య జయంతి వేడుకలను సోమవారం హాలియా పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల నర్సింహయ్య చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంపత్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్యతో పాటు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సత్యం, పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు సైదులు, డైరెక్టర్ సురభి రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

త్రిపురారం : దివంగత నేత నోముల నర్సింహయ్య 67వ జయంతి వేడుకను మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల నర్సింహయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస రెడ్డి, శ్రవన్ కుమార్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్, జానయ్య, శ్రీనివాస్, రామచంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి వెంకటాచారి, శ్రీనివాస్, దస్తగిరి పాల్గొన్నారు.

నిడమనూరు : నోముల నర్సింహయ్య 67వ జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని వేంపాడ్ వద్ద నర్సింహయ్య విగ్రహానికి ఎమ్మెల్యే భగత్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన మర్ల చంద్రారెడ్డి, వేంపాడ్ సర్పంచ్ అర్వ స్వాతి, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, బహునూతల నరేందర్, సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, రవి, శ్రవన్, ఇంకా బీఆర్ఎస్ నాయకులు జానయ్య, వెంకటేశ్వర్లు, కొండల్, శ్రీనివాస్, రాము, కళావతి తదితరులు పాల్గొన్నారు.


నాగార్జునసాగర్ : నర్సింహయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భగత్‌కుమార్

క్లుప్తంగా

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా అశోక్

త్రిపురారం : టీఎస్ఎమ్మార్పీఎస్ నాగార్జునసాగర్ నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా మండలంలోని బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన అశోక్ ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవన్ నిర్వహించిన ఆ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో ఎన్నుకున్నారు. తన నియామనికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

చదువుతోనే భవిష్యత్

త్రిపురారం : చదువు భవిష్యత్ ఆశయాలకు పునాది అని బంజారా మహిళా ఎన్‌జీఓ డైరెక్టర్ ఆనంద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బంజారా మహిళా ఎన్‌జీఓ, హరిప్రియా సంయుక్తంగా నోట్ బుక్స్, పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్, శారధ, అభయ ఆంజనేయ స్వామి వ్యవస్థాపకులు ఈసీ గోపాల్ సుజాత, గోవింద్ పాల్గొన్నారు.

మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా శైలజ


శైలజకు నియామకపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ : బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన పున్న శైలజ నియామకమైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆమెకు నియామకపత్రం అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో పీడీ, పీఈటీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. రవీంద్రప్రసాద్ సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులను మానసిక శారీరకంగా తయారు చేయడంలో వ్యాయమ ఉపాధ్యాయులే కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గురువయ్య, పీడీ లక్ష్మణ్, పాఠశాల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అంజయ్య, రామారావు, చైతన్య, ప్రవీణ్య, రవి, హెల్త్ సూపరివైజర్ బిక్షం, కంప్యూటర్ కోటి, సృజన్‌కుమార్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి పోలే పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు పోలే నరేశ్, ప్రవీణ్, అజయ్, నవీన్, వెంకన్న పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నిడమనూరు : ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గురువుకు పూర్వ విద్యార్థులు స్పందించి రూ. 52వేలు జమ చేసి సోమవారం అందజేశారు. నిడమనూరులోని విద్యాభారతి పాఠశాలలో టీచర్‌గా పని చేసిన రాధాకృష్ణ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంతో తీవ్రంగా గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పాఠశాలలో 2002 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.52వేలను సమకూర్చి ఆస్పత్రిలో బొమ్ము హరిబాబు, బండారు మహేందర్‌లు అందజేశారు.

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న రైతులు

అడవిదేవులపల్లి : మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ తండా, ఉల్సాయిపాలెంలోని 145 సర్వే నంబర్‌లోని రైతులు భూములకు పట్టాలు ఇస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే నల్ల మోతు భాస్కర్‌రావుల ఫ్లెక్సీకి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీనాయక్, ఉప సర్పంచ్ స్వామి నాయక్, హుస్సేన్ రాజు, సోమి రెడ్డి, ప్రసాద్, హరి, వెంకట్‌రెడ్డి, హరియా, రూపా, రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.